అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607
# జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..
సంపుటి - 2 సంచిక -97 శనివారం 21 జూన్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/- 01
Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## వరంగల్ జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు

**వరంగల్/జూన్20(జర్నలిస్ట్ వార్త):**వరంగల్ జిల్లా న్యాయ స్థానానికి శుక్రవారం బాంబ్ బెదిరింపు వచ్చింది. హనుమకొండ జిల్లా కేంద్రంలోని అదాలత్ సెంటర్లో ఉన్న జిల్లా కోర్టుకు గుర్తు తెలియని వ్యక్తి బెదిరింపు కాల్ చేశారు. పోలీసులు వెంటనే అప్రమత్తమై కోర్ట్ ఆవరణలో బాంబ్ స్క్వాడ్, సుబేదారి పోలీసులు తనిఖీలు చేపడుతూ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

# చర్చలకు సిద్ధం..

## కానీ ఆ హక్కులు వదులుకునే ప్రసక్తి లేదు

- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధమన్న రేవంత్ రెడ్డి
- పీఎఫ్ఆర్ ఇచ్చే ముందు తెలంగాణను సంప్రదించకపోవడమే వివాదానికి కారణమని వెల్లడి
- ఈ నెల 23న కేబినెట్ సమావేశం అనంతరం ఏపీని చర్చలకు ఆహ్వానిస్తామన్న సీఎం
- రాష్ట్రాల మధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయని స్పష్టీకరణ



హైదరాబాద్,**జూన్20(జర్నలిస్ట్ వార్త):** గోదావరి - బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరితోనూ వివాదాలు కోరుకోవడం లేదని, అయితే తెలంగాణ హక్కులను మాత్రం వదులుకునే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన రేవంత్ రెడ్డి, పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలుత తెలంగాణను సంప్రదించకుండా నేరుగా కేంద్ర ప్రభుత్వానికి ప్రాథమిక సాధ్యసాధ్యాల నివేదిక (పీఎఫ్ఆర్) సమర్పించడమే ప్రస్తుత వివాదానికి మూలకారణమని రేవంత్ రెడ్డి అన్నారు. మిగతాది 2లో...



## యోగాతో యోగ్యత

- ఎల్బీ స్టేడియం యోగాలో వెంకయ్యనాయుడు
- కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తదితరులు

హైదరాబాద్,**జూన్20(జర్నలిస్ట్ వార్త):** యోగా చేస్తే యోగ్యులు అవుతారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. ఎల్బి స్టేడియంలో జరిగిన యోగా కౌంట్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా వెంకయ్యనాయుడు మాట్లాడారు. మానసిక శక్తులను ఏకం చేసేది యోగా అని ప్రశంసించారు. విశ్వమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో, శాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ సంకల్పమని స్పష్టం చేశారు. యోగాకు మతం లేదు జాతి లేదని, యోగా మన జీవన విధానమని తెలియజేశారు. మిగతాది 2లో...

## మేడిగడ్డ ఎఫెక్ట్...

### నీటిపారుదల శాఖ ఈఎన్సీ

## అనిల్ కుమార్‌పై బదిలీ వేటు

- నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ (జనరల్) జి. అనిల్ కుమార్‌పై బదిలీ
- ఎలాంటి పోస్టింగ్ చూపకుండా ప్రభుత్వానికి రిపోర్ట్ చేయాలని ఆదేశం
- మేడిగడ్డ బ్యారేజీ గ్రౌటింగ్ అంశంలో ప్రభుత్వ ఆగ్రహమే కారణం



హైదరాబాద్,**జూన్20(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ జి.అనిల్ కుమార్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయనకు తదుపరి పోస్టింగ్ ఎక్కడా కేటాయించకుండా, తక్షణమే ప్రభుత్వానికి రిపోర్టు చేయాల్సిందిగా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆకస్మిక బదిలీ వెనుక మేడిగడ్డ ఆనకట్ట గ్రౌటింగ్‌కు సంబంధించిన వివాదమే ప్రధాన కారణంగా తెలుస్తోంది.

మిగతాది 2లో...




2లో

## అమెరికా పర్యటన కంటే ఒడిశాకే ప్రాధాన్యత

### ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించా..

నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు

- ఒడిశాలో బీజేపీ ప్రభుత్వ మొదటి ఏడాది పాలనను కొనియాడిన ప్రధాని



2లో

## ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే

వారిని ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర
-ఇంగ్లీష్ ఒక వారధిలాంటి భాష మాత్రమే
అమిత్ వాఖ్యలకు రాహుల్ కౌంటర్

# ‘యోగాంధ్ర’తో ప్రపంచం ఏపీ వైపు చూస్తోంది...

## కూటమి నేతలను అభినందించిన మోదీ

విశాఖ చేరుకున్న ప్రధాని ఘనస్వాగతం పలికిన చంద్రబాబు, పవన్, లోకేశ్

ఏపీ నేతల సమష్టి కృషి ప్రశంసనీయమన్న ప్రధాని మోదీ



### నేడు విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం



విశాఖపట్నం,**జూన్20(జర్నలిస్ట్ వార్త):** యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిస్తున్న ‘యోగాంధ్ర’ కార్యక్రమం ఏర్పాట్లపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, విశాఖ ఎంపీ భరత్‌లతో ప్రధాని ప్రత్యేకంగా సమావేశమై చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని, దీని ద్వారా ప్రపంచం ఏపీ వైపు చూసేలా చేశారని ప్రధాని మోదీ అభినందించారు. ఏపీ నేతల సమష్టి కృషి, పనితీరు అద్భుతంగా ఉన్నాయని ప్రధాని మోదీ ప్రశంసించారుమిగతాది 2లో...

## కొండా మురళిపై ముప్పేట దాడి



## కోర్టు తీర్పు వచ్చాకే స్థానికం

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మ హేష్ గౌడ్



## 'యోగాంధ్ర'తో ప్రపంచం
# ఏపీ వైపు చూస్తోంది...

(మొదటి పేజీ తరువాయి)
విమానాశ్రయం నుంచి ప్రధాని నేరుగా ఐఎన్ఎస్ దేగాకు చేరుకుని, అక్కడి నుంచి నౌకాదళ అతిథిగృహానికి వెళ్లారు. ఈ రాత్రి ఆయన అక్కడే బస చేస్తారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉదయం విశాఖపట్నం ఆర్కే బీచ్ రోడ్డులో నిర్వహించే భారీ యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొని యోగాసనాలు వేయనున్నారు. కార్యక్రమాలు ముగిసిన అనంతరం, ఉదయం 11:50 గంటలకు ఆయన ఢిల్లీకి తిరుగు ప్రయాణమవుతారని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రధాని పర్యటన నేపథ్యంలో విశాఖ నగరంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సుమారు 5 లక్షల మంది ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, తద్వారా ప్రపంచ రికార్డు సృష్టించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.



**సాగర తీరం వెంబడి అపూర్వ ఘట్టం**

ఈ మెగా ఈవెంట్ కోసం విశాఖ ఆర్కే బీచ్‌లోని కాళీమాత ఆలయం నుంచి విజయనగరం జిల్లా భోగాపురం వరకు సుమారు 34 కిలోమీటర్ల తీర ప్రాంతాన్ని యోగా వేదికగా తీర్చిదిద్దారు. బీచ్ రోడ్డులో మొత్తం 326 కంపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేశారు. ప్రతి 40 అడుగులకు ఒక చిన్న వేదికను నిర్మించారు. ఈ ఏర్పాట్ల దృష్ట్యా, శుక్రవారం (జూన్ 20) నుంచే బీచ్ రోడ్డులో వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. కార్యక్రమంలో పాల్గొనేవారికి ముందుగానే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి, క్యూఆర్ కోడ్ ద్వారా ప్రవేశం కల్పిస్తారు. ప్రతిఒక్కరికీ ఉచితంగా యోగా మ్యాట్, టీ షర్టులు అందజేస్తారు.

**రూ.62 కోట్లతో విస్తృత ఏర్పాట్లు**

సుమారు 62 కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పాల్గొనేవారి సౌకర్యార్థం 3 వేల తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. ప్రతి ఐదు కంపార్ట్‌మెంట్‌లకు ఒక వైద్య శిబిరాన్ని, ప్రధాన వేదిక వద్ద పది పడకల తాత్కాలిక ఆసుపత్రిని సిద్ధం చేశారు. ప్రజల తరలింపు కోసం 3,600 ఆర్టీసీ బస్సులతో పాటు 7,295 ప్రైవేటు బస్సులను ఏర్పాటు చేశారు.

**వర్షం వచ్చినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు**

ఒకవేళ శనివారం వర్షం కురిస్తే, కార్యక్రమానికి అంతరాయం కలగకుండా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మైదానంలో సుమారు 20 వేల మంది గిరిజన విద్యార్థులతో ప్రత్యేక యోగా కార్యక్రమం కూడా జరగనుంది. ఇక్కడ కూడా పది పడకల ఆసుపత్రిని నిర్మించారు.

**భద్రత, పర్యవేక్షణ**

ప్రధాని పర్యటన నేపథ్యంలో విశాఖలో కనీవినీ ఎరుగని రీతిలో భద్రతా ఏర్పాట్లు చేశారు. మొత్తం 10 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, బీచ్ రోడ్డు వెంబడి 2 వేల సీసీ కెమెరాలను అమర్చారు. కార్యక్రమ పర్యవేక్షణకు 26 మంది ప్రముఖ యోగా గురువులు, 1500 మంది శిక్షకులు, 6300 మంది వాలంటీర్లు సేవలందించనున్నారు. తూర్పు నౌకాదళం కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటోందిబీ వారి ఆధ్వర్యంలో 11 యుద్ధ నౌకలపై యోగా సాధన చేయనున్నారు. ప్రధాని మోదీ కాన్వాయ్ కోసం ఐఎన్ఎస్ దేగ నుంచి కమాండ్ గెస్ట్ హౌస్ వరకు పోలీసులు ఇప్పటికే ట్రయల్ రన్ నిర్వహించారు.
ఈ కార్యక్రమం ద్వారా గిన్నిస్ రికార్డు సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర మంత్రి నారాయణ తెలిపారు. ప్రధాని మోదీ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, యోగా కార్యక్రమం కోసం బీచ్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచామని ఆయన వివరించారు. ఈ అపూర్వ ఘట్టం ద్వారా యోగా ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటడమే లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.

# చర్చలకు సిద్ధం..

(మొదటి పేజీ తరువాయి)
"పీఎఫ్ఆర్ ఇచ్చే ముందే మాతో చర్చించి ఉంటే ఈ వివాదం ఉండేది కాదు. కేంద్రానికి ఏపీ నివేదిక ఇవ్వగానే, కేంద్రం కూడా అన్ని రకాల చర్యలకు సిద్ధమవుతోంది" అని ఆయన వివరించారు. ఈ అంశంపై చర్చించేందుకు తమకు ఎలాంటి భేషజాలు లేవని, ఇద్దరు ముఖ్యమంత్రులు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై మాట్లాడుకుందామని ఆయన సూచించారు. "ఒక రోజు కాదు, అవసరమైతే నాలుగు రోజులైనా చర్చిద్దాం. రాష్ట్రాల మధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయి. న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు.
ఈ నెల 23న తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుందని, ఈ భేటీలో బనకచర్ల అంశంపై సమగ్రంగా చర్చించిన తర్వాత, ఆంధ్రప్రదేశ్‌ను అధికారికంగా చర్చలకు ఆహ్వానిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. "ఒక అడుగు ముందుకేసి మేమే ఏపీని చర్చలకు పిలుస్తాం. తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దు. పైన, కింద ఉన్న రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదు" అని ఆయన అన్నారు. విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించుకునేందుకు ఇప్పటికే అధికారులు, మంత్రుల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తెలంగాణ హక్కులను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేసిందని ఆరోపించారు. "నీళ్లు, నిధుల పేరిట బీఆర్ఎస్ నేతలు మోసపూరిత సెంటిమెంట్‌ను అడ్డుపెట్టుకున్నారు. రాయలసీమను రత్నాలసీమ చేస్తానని కేసీఆర్ అన్నారు. గోదావరి జలాలను ఏపీ ఉపయోగించుకుంటే తప్పేంటని కూడా గతంలో వ్యాఖ్యానించారు. కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణ హక్కులను ఏపీకి రాసిచ్చింది కేసీఆర్, హరీశ్ రావులే" అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తాను కృష్ణా జలాల్లో 500 టీఎంసీలకు బ్లాంకెట్ ఎన్ఓసీ అడిగితే మాజీ మంత్రి హరీశ్ రావు తప్పుపడుతున్నారని, ఆయన వాదనలో పసలేదని అన్నారు. 2023లో కేంద్రానికి హరీశ్ రావు రాసిన లేఖలో కేవలం 405 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు అడిగారని గుర్తుచేశారు.
"విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉంది. బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు. దీనిపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందే. గోదావరిలో 968 టీఎంసీలు వాడుకునే వెసులుబాటు తెలంగాణకు ఉంది. కానీ, కేటాయించిన నీటిని వాడుకునేందుకు అవకాశం ఇవ్వకపోవడంతోనే వివాదాలు తలెత్తుతున్నాయి" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడమే ఉత్తమమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వివాద పరిష్కారానికి ఎలాంటి కాలపరిమితి లేదని స్పష్టం చేశారు. జూలై 6, 7 తేదీల్లో మరోసారి ఢిల్లీలో పర్యటించనున్నట్లు ఆయన తెలిపారు. అధికారం కోల్పోయిన అసహనంతోనే హరీశ్ రావు విమర్శలు చేస్తున్నారని, తెలంగాణకు అన్యాయం చేసింది కేసీఆర్, హరీశ్ రావులేనని పునరుద్ఘాటించారు. కేటీఆర్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లైజనింగ్ అధికారిగా పని చేస్తున్నారని, కేసీఆర్‌కు కాళేశ్వరం ఏటీఎంలా మారిందని ప్రధాని మోదీ, అమిత్ షా గతంలో అన్నారని గుర్తుచేశారు. దీనిపై కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# యోగాతో యోగ్యత

(మొదటి పేజీ తరువాయి)ప్రపంచంలోనే అద్భుత సాహసం ఆపరేషన్ సింధూర్ అని కొనియాడారు. ఒకే భూమి? ఒకటే ఆరోగ్యం కోసం యోగ అని అనే సంకల్పంతో ఈ ఏడాది యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని, మనమంతా ఇదే సంకల్పాన్ని తీసుకుని వసుధైవ కుటుంబ భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది యోగ మార్గాన్ని సాధన చేస్తూ ముందుకు సాగుతున్నారని, విదేశీయులంతా యోగ మార్గాన్ని తలకెత్తుకుని ముందుకు సాగుతుంటే, ఈ నేల మీద పుట్టిన మనం యోగ మార్గానికి ఇంకెంత గౌరవం ఇవ్వాలో ఒక్కసారి ఆలోచించుకోవాలని, యోగ మార్గాన్ని అనుసరించవలసిందిగా వెంకయ్యనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, వెంకయ్యనాయుడు..కిషన్‌రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసవర్మ, సినీనటులు కుష్బూ, మీనాక్షి చౌదరి హాజరయ్యారు.

## నీటిపారుదల శాఖ ఈఎన్సీ
# అనిల్ కుమార్‌పై బదిలీ వేటు

(మొదటి పేజీ తరువాయి)
మేడిగడ్డ బ్యారేజీకి గ్రౌటింగ్ పనులు చేపట్టడం వల్ల, నిర్మాణానికి సంబంధించిన సమగ్రమైన పరీక్షలు నిర్వహించేందుకు వీలు లేకుండా పోయిందని జాతీయ ఆనకట్టల భద్రతా అథారిటీ (ఎన్డీఎస్ఏ) నిపుణుల కమిటీ తన తుది నివేదికలో స్పష్టం చేసినట్లు సమాచారం. ఎవరి ఆదేశాల మేరకు ఈ గ్రౌటింగ్ పనులు చేపట్టారనే అంశంపై ప్రభుత్వం అనిల్ కుమార్ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ అంశం ముఖ్యమంత్రి, మంత్రుల స్థాయి సమావేశంలో కూడా చర్చకు వచ్చినట్లు తెలిసింది.
ఇదిలా ఉండగా, మరో వివాదం కూడా అనిల్ కుమార్ బదిలీకి కారణంగా చెబుతున్నారు. ఈఈ నూనె శ్రీధర్‌ను బదిలీ చేసినప్పటికీ, ఆయన పాత స్థానంలోనే కొనసాగేందుకు అనిల్ కుమార్ సహకరించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ పరిణామాలన్నింటినీ తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ప్రభుత్వం, ఈఎన్సీ జనరల్ హోదాలో ఉన్న అనిల్ కుమార్‌ను బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకుంది. అనిల్ కుమార్ స్థానంలో, చీఫ్ ఇంజినీర్‌గా ఉన్న అంజద్ హుస్సేన్‌కు ఈఎన్సీ జనరల్‌గా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలను అప్పగించారు. అంజద్ హుస్సేన్ ఇప్పటికే ఈఎన్సీ (అడ్మిన్)గా కూడా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తాజా ఉత్తర్వులతో ఆయన రెండు కీలక పోస్టుల్లోనూ కొనసాగనున్నారు. ఈ మేరకు నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా శుక్రవారం మెమో జారీ చేశారు.

## ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే

న్యూఢిల్లీ,, **జూన్20(జర్నలిస్ట్ వార్త):**ఇంగ్లీష్ మాట్లాడే వాళ్లు త్వరలోనే సిగ్గుపడాల్సి వస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ శుక్రవారంనాడు తప్పుపట్టారు. దేశంలోని పేద పిల్లలను ఉన్నత విద్యకు దూరం చేసేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని అన్నారు. 'ఇంగ్లీష్ అనేది డ్యామ్ కాదు, ఒక బ్రిడ్జి. ఇంగ్లీష్ అంటే సిగ్గు కాదు, పవర్. ఇంగ్లీషు అనేది ఒక చైన్ కాదు, చైన్‌లను బ్రేక్ చేసే పరికరం. ఇండియాలోని పేద పిల్లలు ఇంగ్లీష్ చదువుకోవడం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఇష్టం లేదు. వాళ్లను ప్రశ్నించేవారు ఉండకూడదని వారు కోరుకుంటున్నారు. తమతో సమానంగా ఎదగడం కూడా వారికి ఇష్టం లేదని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రతిరోజూ ఇంగ్లీష్ మాట్లాడవద్దని,హిందీలో మాట్లాడమని చెబుతుం టారని, అయితే ఆర్ఎస్ఎస్, బీజేపీలోని పిల్లల మాత్రం ఇంగ్లీషు విద్యకు వెళ్తుంటారని, దీని వెనుక కారణమేమిటని రాహుల్ ప్రశ్నించారు. ఎందుకంటే పేద పిల్లలు బోర్డ్ రూముల్లోకి ఎంటర్ కారాదని, అధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలు రాకూడదని వారు కోరుకుంటున్నారని అన్నారు. వాళ్లు ఇంగ్లీషు స్కూళ్లకు వెళ్లి కాంటాక్టులు పెంచుకుంటారని, పేద పిల్లలకు మాత్రం తలుపులు మూసేస్తారని ఆక్షేపణ తెలిపారు.

## అమెరికా పర్యటన కంటే
# ఒడిశాకే ప్రాధాన్యత

న్యూఢిల్లీ,, **జూన్20(జర్నలిస్ట్ వార్త):**
అమెరికా పర్యటనకు రావాలంటూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి వచ్చిన ఆహ్వానాన్ని తాను సున్నితంగా తిరస్కరించానని, ఒడిశా పర్యటనకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఒడిశాలో పర్యటించిన ఆయన, జగన్నాథుని భూమికి రావడం తనకెంతో ముఖ్యమని పేర్కొన్నారు. అంతకుముందు బీహార్‌లో ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న మోదీ, మధ్యాహ్నం ఒడిశా చేరుకుని రోడ్ షో, బహిరంగ సభలో పాల్గొన్నారు.
జీ7 సదస్సు కోసం కెనడా వెళ్లినప్పుడు ట్రంప్ ఫోన్ చేసి, వాషింగ్టన్ మీదుగా వెళ్లాలని సూచించారని, విందులో పాల్గొని చర్చించుకుందామని చెప్పారని అన్నారు. "జగన్నాథుని క్షేత్రానికి వచ్చేందుకు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానాన్ని నేను వినమ్రంగా తిరస్కరించాను" అని మోదీ బహిరంగ సభలో వెల్లడించారు. ఒడిశాలో బీజేపీ ప్రభుత్వ తొలి ఏడాది పాలనను ప్రధాని ఈ సందర్భంగా ప్రశంసించారు. "ఒడిశాలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చింది. పూరీ జగన్నాథ ఆలయానికి చెందిన నాలుగు ద్వారాలను, రత్న భండార్‌ను తిరిగి తెరిపించింది" అని ఆయన అన్నారు.

# కోర్టు తీర్పు వచ్చాకే స్థానికం

హైదరాబాద్**జూన్20(జర్నలిస్ట్ వార్త):**
: కోర్టు తీర్పు వెలువడగానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మ హేష్ కుమార్ గౌడ్ తెలిపారు. స్థానిక సంస్థల ఎ న్నికల గురించి మంత్రులెవరూ మాట్లాడరాదని ఆయన సూచించారు. పార్టీ కార్యకర్తల్లో అనవసరమైన గందరగోళానికి దారి తీయవద్దని ఆయన శుక్రవారం తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల కు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న దే తమ లక్షమని ఆయన తెలిపారు. స్థానిక సం స్థల ఎన్నికలు కోర్టుతో ముడిపడి ఉన్న అంశం కాబట్టి ఎవరూ మాట్లాడరాదన్నారు. ఎవరైనా మాట్లాడితే అనవసరంగా వివాదస్పదమవుతుందని ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగే ఉప ఎన్నికలో తానే పో టీ చేస్తానంటూ మాజీ క్రికెటర్, కాంగ్రెస్ నాయకుడు అజారుద్దీన్ చేసిన వ్యాఖ్యల గురించి ప్ర శ్నించగా, అజర్ తన అభిమతాన్ని చెప్పారని, అ లా ఆశించడంలో తప్పేమి లేదన్నారు. అయితే పార్టీ తరఫున పోటీ చేయడానికి ఉత్సాహం చూ పించే అభ్యర్థులందరి పేర్లను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళతామని, ఎంపిక అధిష్ఠానం చే స్తుందని ఆయన వివరించారు. గతంలో సిట్టింగ్ ఎమ్మెల్యే ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబానికే టిక్కెట్ ఇచ్చి ఏకగ్రీవంగా ఎన్నుకునే సాంప్రదాయాన్ని వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకొచ్చారని ఆయన గుర్తు చేశారు. అయితే బిఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ సాంప్రదాయానికి తెర దించారని ఆయన విమర్శించారు. కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో వెనకడుగు వేసేది లేదన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వెళ్ళి చేపల పులుసు ఆరగించి ఆంధ్రకు అనుకూలంగా ఎవరు మాట్లాడారో, తెలంగాణ వాటా తాకట్టు పెట్టారో అందరికీ తెలుసునని మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు.



**కొండా మురళీ వ్యాఖ్యలపై విచారణ కమిటీ నియామకం**

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి చేసిన వ్యాఖ్యల గురించి ప్రశ్నించగా ఈ విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై సమగ్ర విచారణ కోసం పరిశీలకులను నియమించినట్లు చెప్పారు. నివేదిక సాధ్యమైనంత త్వరగా ఇవ్వాల్సిందిగా పరిశీలకులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. అయితే రెండు వైపులా ఫిర్యాదులు అందాయని ఆయన చెప్పారు. పార్టీ తరపున నియమించిన పరిశీలకుల కమిటీ క్షుణ్ణంగా పరిశీలన చేసి నివేదిక ఇస్తుందని ఆయన వివరించారు. పార్టీలో ఎంత పెద్ద వారైనా ఇలా నష్టం కలిగించినట్లయితే సహించేది లేదన్నారు.

# కొండా మురళిపై ముప్పేట దాడి

హన్మకొండ:**జూన్20(జర్నలిస్ట్ వార్త):**
మాజీ ఎంఎల్‌సి కొండా మురళి పార్టీ పై ఎమ్మెల్యేలపై నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోబోమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఘాటుగా సమాధానం చెప్పారు. గురువా రం సాయంత్రం వరంగల్‌లో కొండా మురళి చేసిన వ్యా ఖ్యల నేపథ్యంలో శుక్రవారం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో అత్యవసరంగా సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, బస్వరాజు సారయ్య, మేయర్ సుధారాణి,కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డి హాజరయ్యారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ పరంగా మాట్లాడుకోవడం జరిగిందని, పార్టీ గీత దాటి కొండ మురళీ మాట్లాడటం పద్ధతి కాదన్నారు. నేతలు నోటికొచ్చినట్లుగా ఏది పడితే అది మాట్లాడితే పార్టీ చూస్తూ ఊరుకోదని అన్నారు. కులాలు అడ్డు పెట్టకుని నచ్చినట్లుగా మాట్లాడుతామంటే కుదరదని, ఇక్కడ అన్ని కులాల వారు ఉన్నారని అన్ని కులాలతో కలుపుకుని పోతున్నామని అన్నారు. ఇలా కులాల పేరుతో దూసిస్తే వారు చేసిన పాపాలు పోతాయా అంటూ కొండా మురళిని ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పార్టీ పరంగా, లేదా ఇతర సమస్యలు



ఇబ్బందులు ఏమైనా ఉంటే పార్టీ నాయకత్వానికి చెప్పుకోవాలి కానీ, ఇలా నోటికి వచ్చినట్లు అడ్డగోలుగా రోడ్లపై మాట్లాడటం మంచి పద్ధతి కాదని, ఇలా మాట్లాడి మీ సీనియారిటీకి రాజకీయకి మిరే దెబ్బ తీసుకుంటున్నారని హెచ్చరించారు. ఈపాపాలను తాము ఎక్కువ కాలం మోయలేమని స్పష్టం చేశారు. పార్టీ అధినాయకత్వం ఈ అంశంపై వెంటనే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రతి నియోజకవర్గంలో గొడవ పెట్టాలని చూస్తున్నారని, ఇందులో తాడోపేడో తేల్చాల్సిందేనని అన్నారు. ఇలాంటి వారి వల్ల పార్టీకి నష్టం కలుగుతుందని, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల నిర్ణయం మేరకు తదుపరి చర్యలు ఉంటాయని, అందరం కలిసి అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెయ్యిల కోట్ల రూపాయలు తీసుకొొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడి చిల్లర రాజకీయ చేసే వారి వల్ల పార్టీకి నష్టం కలుగుతుందని, ఇలాంటి వారిపై అధిష్టానం వెంటనే చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా అధిష్టానానికి దృష్టికి తీసుకువెళ్లి వినతిపత్రం అందిస్తామని తెలిపారు.

# ప్రైవేట్ స్కూల్స్ ఇష్టా రాజ్యం

## జూన్ నెల వచ్చిందంటే గుండెల బాదుకుంటున్న తల్లిదండ్రులు




**సత్తుపల్లి/జూన్20(జర్నలిస్ట్ వార్త):**
వేసవి సెలవులు ముగిసి జూన్ నెల వచ్చిందంటే ప్రతి తల్లిదండ్రులు గుండె లు గుబేల్ మంటున్నాయి. పిల్లల బుక్స్, ఫీజ్ లు ఇలా అదనపు ఆర్థిక భారం మోయాల్సి వస్తుంది. ఎలా అంటే స్కూలు మొదలుపెట్టిది జూన్ నెలలో ఇక ఇక్కడి నుంచి మొదలవుతుంది ప్రవేట్ స్కూల్ ఇష్టారాజ్యం, ఆ ప్రైవేట్ స్కూలు వారి దగ్గరే బుక్స్ యూనిఫామ్ కొనాల్సిందే నంట బయటదొరకవు కొన్నా ఒప్పుకోము మా దగ్గర కొనాలి అంటారు. బుక్స్ రేట్లు చూస్తే ఆకాశం ను అంటే ధరలు పోనీ అన్ని బుక్స్ ఉపయోగపడతాయా అంటే అవన్నీ చెబుతారా అంటే చెప్పే పరిస్థితి ఉండదు కానీ ఎందుకు ఇస్తారో అర్థం కాక తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. ఒకటో తరగతి నుండి ఐఐటి, జేఈఈ అంటూ బుక్స్ కొనటం వాటిని వాటిని చెబుతారా అంటే కొన్ని స్కూల్ అయితే కనీసం ఆ బుక్స్ ఓపెన్ చేసే పరిస్థితి కూడా లేదు. ఇలా తల్లిదండ్రుల బలహీనతను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ స్కూళ్లు డబ్బులు దండిగా దండుకుంటున్నారు. కొన్ని కార్పొరేట్ స్కూల్స్ ఫస్ట్ మాట్లాడుకున్న ఫీజ్ కి సంవత్సరం చివర కట్టే సమయానికి కొన్ని రకాల టెస్ట్ ల పేరు చెప్పి రెట్టింపు వేసి వసూలు చేస్తున్నారు. ఒకటో తరగతి రెండో తరగతి వారికి ఐఐటీ అవసరమా, ఇక కొత్తగా స్కూల్లో చేరాలంటే అడ్మిషన్ ఫీజు నుండి మొదలవుతుంది చెప్పే చదువులు మూరెడు ఫీజులు మాత్రం బారెడు అన్న చందంగా ప్రైవేట్ స్కూలు వ్యవహరిస్తున్నాయి జూన్ నెల మొదలు కావడంతోనే రైతులకైతే మూలిక నక్కపై తాటికాయ పడ్డట్టు ఈ ఫీజులు భారం కూడా తోడు అవుతుంది. జూన్ నెలలో వ్యవసాయదారులు వ్యవసాయ పనుల నిమిత్తం పెట్టుబడులు కావాలి. అదే సమయంలో పిల్లల స్కూల్ ఫీజులు మరియు బుక్స్, యూనిఫామ్, టై, బెల్ట్, షూస్ రూపంలో అదనపు భారం మోయాల్సిన పరిస్థితి రైతు సోదరులది. ఏ ఒక్క ప్రైవేట్ స్కూల్ కూడా బుక్స్ అమ్మకూడదు కానీ ప్రతి స్కూల్లో కూడా ఇదే తంతు నడుస్తుంది. దీనిపై ఉన్నతాధికారులు స్పందించాల్సిందిగా తల్లిదండ్రులు కోరుతున్నారు. పేరెంట్స్ బలహీనతను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ స్కూళ్లు డబ్బులు దండిగా దండుకుంటున్నారు. ఇక కొన్ని కార్పొరేట్ పేరు చెప్పుకొని కొన్ని స్కూల్స్ ఉన్నాయి. అవి పేరుకే కార్పొరేట్ సౌకర్యాలు మాత్రం నిల్. కానీ మా దగ్గర పిల్లలు చదివిస్తే వారి భవిష్యత్తుకు మాదే గ్యారంటీ అంటూ పిల్లలు చేర్చుకుంటారు చేర్చుకున్న తర్వాత చదువు చెప్పటం దేవుడెరుగు ఎలాగంటే స్కూలు మొదలైన తర్వాత మూడు నెలల నుంచి కార్పొరేట్ స్కూల్స్ అడ్మిషన్ల కోసం టీచర్స్ ని తిప్పడంమొదలవుతుంది. టీచర్స్ అడ్మిషన్ల కోసం వెళితే ఇక్కడ పిల్లల పరిస్థితి ఏంటి అనేది వారికి అనవసరం వారికి కావాల్సింది అడ్మిషన్లు, ఫీజులు మాత్రమే, చదువు చెప్పే టీచర్స్ పై టార్గెట్ లు పెట్టి ఈ నెల ఇన్ని అడ్మిషన్లు చేస్తే నే మీకు శాలరీ వస్తుంది అని లేకపోతే రాదు అంటూ చెప్పడం వలన వారు చదువు తర్వాత ముందు అడ్మిషన్ ముఖ్యం అని స్థితి కి వచ్చేలా చేస్తున్నాయి ఈ కార్పొరేట్ స్కూల్స్, వీరి టార్చర్ తట్టుకోలేక మధ్యలో మానివేసిన టీచర్స్ ఎందరో, ఇక ఇంకో రకం మాయాజాలం కార్పొరేట్ స్కూల్స్ చాలా బ్రాంచ్ లు ఉంటాయి, అందులో కొన్ని వందల మంది విద్యార్థులు ఉంటారు కానీ పదుల సంఖ్యలో మాత్రమే రాంక్స్ వస్తాయి కానీ అవి ఇక్కడే వచ్చినట్లు ప్రచార పర్వం మొదలుపెడతారు, పేరెంట్స్ నీ వారి అన్ని బ్రాంచ్ లలో ఫస్ట్ వచ్చిన వారి పాంఫ్లెట్ చూపించి ఇక్కడే వచ్చినట్లు ప్రచారం చేస్తూ పేరెంట్స్ నీ దైలమాలో పడేస్తారు. ఇది నమ్మి తమ పిల్లల భవిష్యత్ నీ విరి చేతిలో పెడతారు. వారి మాయమాటలు నమ్మి చేర్పించిన పిల్లల తల్లిదండ్రులు పిల్లల చదువు చూసి వారి భవిష్యత్ తలుచుకొని కక్క లేక మింగలేక అడిగిన కాడికి ఫీజ్ లు కట్టి అవేకాకుండ ఆ టెస్ట్, ఈ టెస్ట్ అంటూ అదనంగా డబ్బులు వసూలు చేసి పేరెంట్స్ నీ పీల్చి పిప్పి చేస్తున్నాయి. పిల్లాడి చదువు ను గాలికి వదిలేస్తూన్నాయి. సేవా పేరుతో పర్మిషన్ తెచ్చుకునే స్కూల్స్ సేవా అనే పేరు ను మార్చి వ్యాపారం గా చేస్తున్నాయి, ఒక పెద్ద ఎత్తున వ్యాపార సామ్రాజ్యం ఏర్పాటు చేసుకొంటూ, కొద్దో గొప్పో మానవతా దృక్పథంతో నడిచే స్కూల్స్ నీ అణగా దొక్కేస్తున్నాయి ఈ కార్పొరేట్ ముసుగు వేసుకున్న స్కూల్స్. వీటి తీరు ఎలా ఉంటుందో అంటే మాట్లాడుకున్న ఫీజ్ ఇయర్ ఎండింగ్ లో దాన్ని రెట్టింపు వేసి వసూలు చేస్తున్నారు. తల్లి దండ్రులు పిల్లల చదువు కి ఇబ్బందీ ఔతుంది అని మారు మాట్లాడకుండా జేబులు గుల్ల చేసుకుంటున్నారు. ఈ కార్పొరేట్ మాయాజాలం లో చిన్న చిన్న స్కూల్స్ మనుగడ ప్రశ్నార్థకం గా మారింది. కొన్ని చోట్ల వీరి తాకిడి కి మూత పడటం జరిగింది. ఇకనైనా విద్యా శాఖ అధికారులు ఈ వైపుగా దృష్టి సారించి తగుచర్యలు తీసుకోవాలని తల్లి దండ్రులు, విద్యావేత్తలు కోరుచున్నారు

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

# మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**అశ్వారావుపేట/జూన్20(జర్నలిస్ట్ వార్త):**
నియోజకవర్గం చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి మండలాల్లో శుక్రవారం పర్యటించిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఆయా ప్రాంతాల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం ఏడాదిన్నర పూర్తి చేసుకుందన్నారు. ఈ ఏడాదిన్నర కాలంలో ఆనాడు పది సంవత్సరాలు పరిపాలించిన ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలు అమలు చేస్తూనే రాష్ట్రం సుమారు 8 లక్షల 19 వేల కోట్ల అప్పులో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం పేదవాడి కళ్లలో ఆనందాన్ని చూడాలని అభివృద్ధి , సంక్షేమాన్ని రెండూ అమలు చేస్తూ వస్తుందన్నారు. ప్రతీ హామీని నెరవేర్చాలనే తపనతో ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పడానికి సంతోషిస్తున్నాని తెలిపారు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఆడబిడ్డలు ఎంత దూరం ప్రయాణం చేసిన ఒక్క రూపాయి చార్జీ





లేకుండా ఉచిత బస్సు ప్రయాణం, 40శాతం మెస్ ఛార్జీలు పెంపు, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీల పెంపు , రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం, క్వింటా సన్నాలకు రూ. 500 బోనస్, కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని మన ప్రభుత్వం చేపట్టిందన్నారు.
రైతన్నలకి ఆనాటి ప్రభుత్వం పది సంవత్సరాల్లో రూ. 17వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తే... ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన పది నెలలోనే రూ. 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందన్నారు.
పేదవాడు కలలు కన్న డబుల్ బెడ్ రూమ్ ఇంటి కలను ఆనాటి ప్రభుత్వం పదేళ్లుగా కలలాగానే మిగిలిస్తే ... ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి రాగానే ఆ కోరిక నెరవేరుస్తూ వస్తుందని వివరించారు. ఆనాటి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం రైతుబంధు ద్వారా ఎకరానికి రెండు విడతల్లో రూ. పదివేల రూపాయలు ఇస్తే మన ఇందిరమ్మ ప్రభుత్వంలో రైతు భరోసా పేరుతో ఎకరానికి రూ. 12 వేల రూపాయలు ఇస్తున్నాంని తెలిపారు. గత మూడు రోజుల క్రితం నుంచి రైతు భరోసా నిధులు జమ అవుతూ వస్తున్నాయన్నారు. తొమ్మిది రోజుల్లోనే మొత్తం రూ. 9వేల కోట్ల రైతు భరోసా నిధులు లబ్ధిదారుల రైతుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదవాడికి అండగా ఉండాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక వచ్చినా ఇందిరమ్మ ప్రభుత్వం తరుపున నిలబడే అభ్యర్థులను దీవించాలని వివరించారు.

## విశ్వశాంతి లో విద్యార్థులకు యోగా పట్ల అవగాహన.







**సత్తుపల్లి/జూన్20(జర్నలిస్ట్ వార్త):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారంవిశ్వశాంతి లో విద్యార్థులకు యోగా పట్ల అవగాహన కల్పించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒత్తిడి, ఆందోళనల మధ్య మనిషి మానసిక ,శారీరక ప్రశాంతత కోల్పోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యోగా ఒక శక్తివంతమైన ఆయుధంగా పనిచేస్తుందని గత 25 సంవత్సరాలుగా సత్తుపల్లిలో ఉచిత యోగ శిక్షణ అందజేస్తున్న రాజరత్నాచారి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) పురస్కరించుకొని శు క్రవారం విశ్వశాంతి విద్యాలయంలో యోగ ఆసనాలు , నమస్కారాలు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు.
శరీరము, మనసు, ఆత్మ మూడింటిని సమతుల్యంగా ఉంచే జీవన విధానం యోగ అని ఆయన వివరించారు. బెంగళూరులో యోగా శిక్షణ పూర్తి చేసి హైదరాబాదులో వైద్యురాలిగా పనిచేస్తున్న విశ్వశాంతి పూర్వ విద్యార్థిని డాక్టర్ బత్రా భవాని మాట్లాడుతూ ధ్యాన సాధన సక్రమంగా చేస్తే ఏకాగ్రత పెరుగుతుంది. చదువులో మెరుగైన ఫలితాలు వస్తాయి. డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు తగ్గుతాయని వివరించారు. యోగ అంటే కష్టమైన ఆసనాలు కాదు. దానికి వయసుతో సంబంధం లేదు .మనసు ప్రశాంతంగా ఉంటుందని వివరించారు.
అనంతరం రాజరత్నాచారి, భవానీ లను విశ్వశాంతి విద్యార్థులు, ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం.



**చెన్నారావుపేట/జూన్20(జర్నలిస్ట్ వార్త):** పేదింటి కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు వరం లాంటిదని,విడతల వారీగా అర్హులందరి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని మాజీ ఉపసర్పంచ్ కరుణాకర్ గౌడ్ అన్నారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి సొంతింటి కల సహకారం కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కల సహకారం అవ్వడం సంతోషంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయని పాత ముద్దుపురం గ్రామ ప్రజలు ఎవరు అధైర్య పడ వద్దని విడతల వారీగా అర్హత ఉన్న వారికి ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంజిత్ కుమార్, లక్ష్మణ చారి, మాదాసి దేవేందర్, కారాబారి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలను సంక్షేమం కాంగ్రెస్ తోనే

### మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్



**చెన్నారావుపేట/జూన్20(జర్నలిస్ట్ వార్త )**
:పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ద్వారనే సాధ్యమౌతుందని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్ అన్నారు.. చెన్నారావుపేట మండలం అమీనాబాద్ తండా లో ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులకు గృహ నిర్మాణ హక్కు పత్రాలు ఇచ్చిన సందర్భంగా. వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు..కాంగ్రెస్ తోనే పేదింటి కళ సాకారమవుతుందని. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు హక్కు పత్రాలు ఇచ్చి ముగ్గు పోసి భూమి పూజ చేసే కార్యక్రమంలో అయన మాట్లాడుతూ 10 ఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ పేదలను ఆదుకున్న దాఖలు లేవని మాయ మాటలు చెప్పి 10 సంవత్సరాలు పబ్బం గడిపిందని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమని వారు అన్నారు...ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ,ఎంపీడీవో శ్రీ వాణి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్,అమీనాబాద్ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు రవి, మాజీ సర్పంచ్ జాటోత్ స్వామి, దారావత్ రాములు, మాజీ వార్డు మెంబర్స్ జాటోత్ రఘు,ధరావత్ బీమా, ఈర్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి

### -బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.



**రాయపర్తి/జూన్20(జర్నలిస్ట్ వార్త):**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు,చేరికల కమిటీ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మైలారం గ్రామంలోని ఆయన నివాసంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం నాయకులు,కార్యకర్తలు కష్ట పడి పని చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని గాలికి వదిలేసిందనీ అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,బద్దం వేణుగోపాల్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, కత్రి రవీందర్ రెడ్డి, సంధి వంశీధర్ రెడ్డి,బాధ సారయ్య,పెరటి యాదవ రెడ్డి గబ్బేట యాకయ్య, గుగులోత్ చందు నాయక్, బైరు యాకయ్య, సంపత్ రెడ్డి, బోయిని కుమార్, ఎల్లస్వామి, కోలా సంపత్, గాడిపెల్లి రాములు, కోలా కుమార్, బాధ సుధాకర్, చిత్ర దర్గయ్య, బాధ రవి, కోలా సంపత్ తదితరులు పాల్గొన్నారు

## ధర్మసాగర్ లో అంబులెన్స్ లో తనిఖీలు





ధర్మసాగర్/జూన్20(జర్నలిస్ట్ వార్త):
హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో 108 సర్వీస్ 102 అంబులెన్స్ ను జిల్లా మేనేజర్ మంద శ్రీనివాస్ శుక్రవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 108 సర్వీస్ అత్యాధునిక టెక్నాలజీతో నడపబడుతున్నది దానికి అనుగుణంగా అత్యధిక మెడికల్ ఎక్విప్మెంట్స్ అంబులెన్స్ లో ఉన్నాయి ఆ మెడికల్ పరికరాలు పనిచేస్తున్నాయో లేదో చెక్ చేయడం జరిగిందని అన్నారు మరియు అత్యవసర వైద్యానికి సంబంధించిన మందులు మెడిసిన్స్ అవైలబుల్ మెడిసిన్స్ చెక్ చేయడం జరిగింది రిజిస్టర్లు తనకి చేయడం జరిగిందని అన్నారు ప్రజలకు అందుబాటులో 24 గంటలు అత్యవసర సేవలు అందించాలని మరియు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని ఆపద సమయంలో మాత్రమే సర్వీసును ఉపయోగించుకోవాలని సమయాన్ని వృధా చేయకూడదని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నాగేశ్వరరావు కొట్టే సుధాకర్ చిత్తూరు ప్రవీణ్ కుమార్ దినేష్ తదితరు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం



**తల్లాడ/జూన్20(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండల కేంద్రంలో విద్యుత్ శాఖ అధికారి రాయల ప్రసాద్ శుక్రవారం మాట్లాడుతూ తల్లాడ విద్యుత్ సబ్స్టేషన్ లో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం సమయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 11:00 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును . సబ్స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలకు పరిశ్రమలకు అంతరాయం కలుగును. విద్యుత్ అధికారిరాయల ప్రసాద్ అసిస్టెంట్ ఇంజనీర్ విద్యుత్ శాఖ, ఒక ప్రకటనలో తెలిపారు

# మేస్త్రీలతో సమావేశం



**పర్వతగిరి/జూన్20 (జర్నలిస్ట్ వార్త):** మండల ప్రజ పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించే మేస్త్రీలతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేయనైనది. ఇట్టి సమావేశములో మండల పరిషద్ అభివృద్ధి అధికారి శంకర్ నాయక్ మేస్త్రీలకు తగు సూచనలు ఇవ్వడం జరిగినది. 1). ఇందిరమ్మ ఇళ్ళు ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించ వలెను. 400 sft కంటే తక్కువ గాకుండ, 600 sft కంటే ఎక్కువ గా కుండా నిర్మాణం చేపట్టాలి. 2)ఇంటినిర్మాణం 45 రోజుల్లో పూర్తి చేయాలి. 3)షార్ట్ కాలమ్ తో నిర్మాణమ్ చేయాలి. 4)సిమెంట్ ఇటుకలను వాడాలి. 5)పైన కాలమ్, స్లాబ్ బీమ్స్ పోయ రాదు. మేస్త్రీ లు 1 ఎస్ ఎఫ్ టీ కి రూ.300 రూపాయలు మాత్రమే తీసుకోవాలి. అదిగమించిన వారి పై కఠిన చర్యలు తీసుకొనబడును అని తెలియజేశారు.

# ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం



**పర్వతగిరి/జూన్20 (జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి శుక్రవారం ముగ్గు పోశారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ శంకర్ నాయక్, హౌసింగ్ డీ ఈ ఈ లాల్ కిషన్ నాయక్,నాయకులు అనిల్ రావు, శ్రీనివాస్ నాయక్, రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కలిసిన విశ్వబ్రాహ్మణులు సంఘం



**ఖమ్మం బ్యూరో/జూన్20(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్గా నియమితులైన అనుదీప్ దురుశెట్టి ని కలెక్టర్ కార్యాలయం లో శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమం లొ తల్లాడ మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహచారి,విశ్వబ్రాహ్మణ సంఘ కమిటీ కోశాధికారి గంటల వెంకటాచారి, రుద్రాక్ష బ్రహ్మం, తాటికొండ కృష్ణ, ఇందొజు రవి,రామకృష్ణచారీ,మల్లెల వెంకటచారీ,రుద్రాక్ష బ్రహ్మం, తదితరులు ఉన్నారు. మండల కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు

# ఫుట్ పాత్ దాటుతున్న వ్యాపారం

- రోడ్లపైనే వస్తువులు దుకాణాలు
- షాపుల ముందు చిరు వ్యాపారుల వద్ద నెలకు వేలల్లో డిమాండ.
-ప్రధాన సెంటర్ లో జరిగే ప్రమాదాలకు రోడ్డు కి ఇరువైపులా చిరు వ్యాపారులే కారణమా....!.
అధికారులు నిర్లక్ష్యం వీడేది ఎన్నడూ....?

**కల్లూరు/జూన్20(జర్నలిస్ట్ వార్త):** కల్లూరు పట్టణంలో వ్యాపారులు రోడ్లపైకి ఎగబాకుతున్నారు దీంతో ప్రజలు పాదాచార్యులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతినిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో ట్రాఫిక్ సమస్య ఇబ్బందిగా మారింది. రోడ్లపైనే వారి షాపులు ముందు స్థలాలను అద్దేకిస్తున్న సంఘటనలు వినిపిస్తున్నాయి. చిరు వ్యాపారులు తమ జీవన భృతి కొరకై షాపుల యజమానులు చిరు వ్యాపారుల నుంచి రోజుకు వంద రూపాయల నుంచి రెండు వందల రూపాయలు వరకు వసూలు చేస్తున్నట్టు తెలిసింది. కొన్ని స్థలాలు వ్యాపారాలకు అనుకూలంగా ఉండే వారికి అధిక మొత్తంలో విక్రయిస్తున్నారని అంటున్నారు. దీంతో రోడ్లపై ఎగబాకిన వ్యాపారులను బట్టి పాదాచార్యులకు తిప్పులు తప్పడం లేదు. ఖమ్మం నుంచి రాజమండ్రి రాష్ట్ర రహదారి కావడంతో వాహనాలు రద్దీగా ఉండటం కొన్ని సందర్భాల్లో పాదాచార్యులు సైకిల్, టు వీలర్ తో వచ్చే సందర్భాల్లో ప్రధాన సెంటర్లో పెద్ద వాహనాలు వచ్చినప్పుడు వారి నుండి తప్పించుకునే పరిస్థితి లేకపోవడంతో ప్రమాదంలు జరిగిన సంఘటనలు కనపడుతున్నాయి. ఫుత్ పాత్ దాటి రావడం వలన ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయముతో పాటు నడిచి వెళ్లే వారికి ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా కనబడుతున్నాయి. గతంలో పలు సందర్భాలలో ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు చర్యలు ప్రారంభించగా చిరు వ్యాపారులు ఫుట్ పాత్ దాటి ఆరు అడుగుల వరకు వ్యాపారాలు నిర్వహించుకోవడానికి అవకాశం కల్పించండని అధికారులను వేడుకోవటం జరిగింది. అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టకపోవడంతో మరల యధావిధిగా పరిస్థితులు నెలకొన్నాయి. పట్టణంలో సాయంత్రం నాలుగు గంటలు దాటితే రోడ్లు కిటకిట లాడుతుంటాయి. ఇటు నూతన బస్టాండ్ నుండి ఎన్ఎస్పి వరకు ఫుట్ పాత్ ల మీద చిరు వ్యాపారాలు టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు, పండ్ల వ్యాపారాలు, పలు వాహనాలు రోడ్లపైనే పార్క్ చేయడంతో ప్రజలు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనివల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కల్లూరులో పెరుగుతున్న రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లయితే ప్రధాన సెంటర్లో అతి వేగంగా వెళ్తున్న వాహనాలు కూడా నియంత్రించడానికి అవకాశం ఉన్నదని, ఎవరికి ఇబ్బందులు లేకుండా ఈ విషయంపై అధికారులు ఎలా స్పందిస్తారని ప్రజలు అంటున్నారు.



## వాహనదారుల నిర్లక్ష్యం ప్రమాదాలకు ఒక కారణం

వాహనదారుల నిర్లక్ష్యం కూడా లేకపోలేదు వారు నిర్లక్ష్యం మూలన ప్రమాదాలు జరిగే పరిస్థితి కూడా కనపడుతున్నాయి. షాపుల దగ్గరకు వచ్చినవారు స్థలం లేక పోవటంతో ఒక్కొక్క సందర్భంలో వాహనాలను రోడ్లు పైనే పెట్టడం పరిపాటుగా మారింది. వాహనదారుడు భయము లేని తనం నిర్లక్ష్యంగా ప్రవర్తించడం వలన వలన ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయి. వాహనాలు రద్దీ పెరగడం వలన, దీనికి తోడు ప్రధాన సెంటర్లలో మండలంలో ఉన్న 31 గ్రామ పంచాయతీల నుంచి తమ అవసరాల కొరకు రాకపోకలు కొనసాగించడం జరుగుతుంది. ఈ విధంగా రోడ్లుపై తీవ్ర ఆటంకం కలిగే పరిస్థితి ఉంటుంది. దీనికి తోడు తల్లాడ, తిరువూరు, పెనుబల్లి,మధిర రోడ్డు నందు లోకల్ ఆటోలు ఉండటం వల్ల ప్రధాన సెంటర్లో కొంత ఇబ్బంది కలుగుతుంది. ఏది ఏమైనా ప్రజలకు ఇబ్బందులు లేకుండా, ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా నియంత్రించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## ఫుట్ పాత్ లు దాటి రేకుల షెడ్లు

పట్టణంలో వ్యాపార సముదాయము నుంచి ఫుట్ పాత్ దాటి రోడ్డుకు ఆనుకునే విధంగా రేకుల షెడ్లు, బండ్లు ఉండటం వలన రోడ్డు మూసివేయడం కొంత ఇబ్బంది ఏర్పడుతుంది. గతంలో రోడ్డుపై వెళ్తున్నటువంటి కొంతమంది వ్యక్తులకు వాహనాలు మీదకు వస్తున్న తప్పించుకోవడానికి ప్రయత్నం చేసిన రోడ్డు పక్కన సరైన స్థలం లేకపోవడంతో ప్రమాదం జరిగిన సంఘటనలు కో కొల్లలు ఉన్నాయి. కానీ రోడ్డు దిగి వెళదామనుకున్న సమయంలో అక్కడ రోడ్డు పక్కనే వ్యాపారం చేసే రకరకాల వ్యాపారాలకు సంబంధించిన వారి వస్తు సామాగ్రి రోడ్డు మీద ఉండటం ఇబ్బందికరంగా మారిన సంఘటన ప్రస్తుతం కనపడుతున్నాయి. ఇప్పటికైనా రోడ్లపై ఉన్న షాపుల సామాన్లు తొలగించాలని, ట్రాఫిక్ అంతరాయం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకొని, రోడ్డు క్లియర్ చేస్తే ప్రమాదాలు జరగకుండా, ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండే అవకాశం కలుగుతుంది. పటిష్టమైన చర్యలు కోసం నిర్లక్ష్యంగా వ్యవహరించే షాప్ యజమానులకు నోటీసులు ఇచ్చి చర్యలు చేపట్టినట్లయితే ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండే అవకాశం ఉంది.

## ప్రజల ఆగ్రహం

రోడ్లపై ఎగబాగడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సరైన దృష్టి పెట్టకపోవడం వల్లనే ప్రతి ఒక్కరు బాధ్యత లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు సరైన దృష్టి పెట్టీ చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మారకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

## -గణపురం ఎస్ఐ రేఖ అశోక్



**గణపురం/జోన్20(జర్నలిస్ట్ వార్త):**మారకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. శుక్రవారం పీఎం శ్రీ మోడల్ స్కూల్ లో స్థానిక ఎస్సై ఘనపురం ఆధ్వర్యంలో మారక ద్రవ్యాల నిర్మూలనకై, ఆన్లైన్ లో జరిగే ఆర్థిక మోసాల పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడ%శీ% జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్సై శ్రీ రేఖ అశోక్ మాట్లాడుతూ మత్తును కలిగించే మారక ద్రవ్యాలను వాడకూడదని వినియోగిస్తే కలిగే అనర్థాలు ఎంతో వివరించడం జరిగింది. ఆర్థిక మోసాలకు కారణమైన అనవసరపు మెసేజ్ లు, వాటి లింకులు ఓపెన్ చేసి రిప్లై ఇస్తే కలిగే ఆర్థిక నష్టాల పట్ల అవగాహన కలిగించారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఈ. తిరుపతి మాట్లాడుతూవిద్యార్థులు తమ పూర్తి సమయాన్ని చదువుకోసం కేటాయించి గొప్ప ప్రయోజకులు కావాలని అందుకోసం ఇలాంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ మారక ద్రవ్యాలు వినియోగిస్తే మన శరీరంపై కలిగే దుష్ప్రభావాలను చక్కగా వివరించారు.

# యువత క్రీడల్లో రాణించాలి

## - ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి/జూన్20(జర్నలిస్ట్ వార్త):** యువత క్రీడల్లో రాణించాలని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మైలారం,రాయపర్తి,రావుల తండ గ్రామాలలోని యువతకు క్రికెట్ కిట్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం లభిస్తుందని అన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్దర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,బందేల బాలరాజు,బద్దం వేణుగోపాల్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, సంధి వంశీధర్ రెడ్డి,కర్ర రవీందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, గాదె రవీందర్ రెడ్డి, ఎండీ యూసఫ్,మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్,గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము,ఎండీ అక్బర్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, ఉబ్బని కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ వింగ్ ఎన్సిసి విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ

## - యువత దేశానికి ఆదర్శం కావాలి - ఎన్సిసి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వింగ్ కమాండర్ వినోద్ కుమార్ ఆర్య

**వర్ధన్నపేట/జూన్20(జర్నలిస్ట్ వార్త):** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వర్ధన్నపేట లోని 27 మంది ఎన్సిసి కేడెట్ లకు ఉచిత యూనిఫామ్ కిట్ ను 4(టీ) ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్సిసి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, వింగ్ కమాండర్, శ్రీ వినోద్ కుమార్ ఆర్య చేతుల మీదుగా అంద చేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఎన్సిసి వల్ల నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే కాక ఎన్నో మెండైన అవకాశాలు కలుగుతాయని తెలియచేసారు.
అదేవిధంగా పాఠశాల మొదటి బ్యాచ్ లో ఉత్తీర్ణత సాధించిన 22 మంది ఎన్సిసి విద్యార్థులకు 'ఏ' సర్టిఫికేట్ లను. అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ వర్ధన్నపేట పాఠశాలలో ఎన్సిసి ఒక గొప్ప అవకాశముగా అభివర్ణించారు. వర్ధన్నపేట విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనుటకు పాఠశాలలో పెద్ద ఎత్తున అడ్మిషన్లు పెంపొందించాలని




సూచించారు. పాఠశాల అసోసియేట్ ఎన్సిసి ఆఫీసర్, ఫస్ట్ ఆఫీసర్, ఎన్. మనుజేందర్ రెడ్డి మాట్లాడుతూ యూనిఫామ్ కిట్ లో ఎన్సిసి బ్లూ గ్రే-యూనిఫామ్ తో పాటు ట్రాక్ సూట్, పి-కాప్ ,టీ- షర్ట్ , రెండు జతల షూస్, సాక్స్, బెల్ట్, బారెట్, ఎంబ్లెమ్, పంపం, ఎన్సిసి షోల్డర్ బ్యాడ్జ్, నేమ్ ప్లేట్, విజిల్ రోప్, షూ పోలిష్, బ్రష్ మొదలైనవి అందచేశామన్నారు. నేటి క్రమశిక్షణ



గల క్యాడెట్లే రేపటి భావిభారత నిర్మాతలని వారు తెలియ జేశారు.. ఈ కార్యక్రమములో యూనిట్ అడ్జెటెంట్ ఆర్కే శర్మ, జి సి ఐ శీతల్ రాణా, ట్రైనింగ్ ఐ సి అశోక్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు వాణి, అశోక్, కుమార స్వామి, దేవయ్య, లలిత్ కుమార్, రజని ప్రియదర్శిని, రోహిణి, కళ్యాణి, సునీత, మంజు సుప్రియ, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# హైలెవెల్ బ్రిడ్జి శంకుస్థాపన



**అన్నపురెడ్డిపల్లీ/జూన్ 20(జర్నలిస్ట్ వార్త):**హైలెవెల్ బ్రిడ్జి శంకుస్థాపను శుక్రవారం మంత్రి పొంగులేటి ప్రారంభించారు. అనపరెడ్డిపల్లి కంపగూడెం లో హైలెవెల్ బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమము లో పాల్గోని బ్రిడ్జి శంకుస్థాపన చేసిన రాష్ట్ర రెవున్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, టీజీ ఐడిసి ఛైర్మెన్ మువ్వా విజయబాబు, అశ్వారావుపేట ఎంఎల్ఏ జారే ఆదినారాయణ. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం అని మీ అందరి ఆదరాభిమానాలు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు,పొంగులేటి, మువ్వా , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కిస్టాపురం గ్రామంలో వికసిత భారత్ సంకల్ప సభ

**సత్తుపల్లి/జూన్20(జర్నలిస్ట్ వార్త):** భారతీయ జనతా పార్టీ సత్తుపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు శాలి శివ అధ్యక్షతన కిష్టపురం గ్రామంలో వికసిత భారత్ సంకల్పసభ శుక్రవారం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్ లు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ఈ 11 సంవత్సరాల అమృత కాలంలో ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో కేంద్ర ప్రభుత్వం అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటూ దేశ సంరక్షణతో తన వంతు ముద్రను వేశారని. పటిష్టమైన రక్షణ వ్యవస్థ కోసం అధిక నిధులను కేటాయించడమే కాక సరిహద్దుల్లో ప్రధాని అనేకసార్లు సైనికులతో కలిసి దీపావళి వంటి సంబరాలు జరుపుకుంటూ స్ఫూర్తిదాయకంగా నిలిచారు. నేడు భారత్ వైపు శత్రు దేశాలు కన్నెత్తి చూడాలంటేనే భయపడే విధంగా, ఉగ్రవాదులకు స్వర్గధామంగా మారిన పాకిస్తాన్ పై సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్ పేరుతో ఉగ్రముకల స్థావరాలను ధ్వంసం చేసి ప్రపంచం ముందు పాకిస్తాన్ అసలు రంగును బయటపెట్టారు. భారత సైనికుల జోలికి గాని, భారత పౌరుల జోలికి గాని వస్తే ఏమవుతుందో ఆపరేషన్ సింధూర్ పేరుతో నిరూపించారు. ఇక భారతదేశాన్ని మేకిన్ ఇండియా పేరుతో స్వదేశీ వస్తు ఉత్పత్తిలో



అగ్రగామిగా నిలబెడుతూ ప్రపంచంలోనే నాలుగవ ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేసింది అన్నారు, ఈ 11 సంవత్సరాల్లో ప్రపంచంలో మరే దేశంలో లేనంతగా డిజిటల్ లావాదేవీలు విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చాయన్నారు. ఢిల్లీ నుండి గల్లీ వరకు ప్రతి పౌరునికి అభివృద్ధి ఫలాలు అందించడంలో మోదీ సర్కార్ ముందుందని అన్నారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ, డాక్టర్ శ్యామా ప్రకాష్ ముఖర్జీ వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని అంత్యోదయ సిద్ధాంతం అమలుపరుస్తూ డిబిటి వంటి విధానాలను అనేక ప్రభుత్వ పథకాల్లో ప్రవేశపెట్టి చిట్టచివరి నిరుపేదకు కూడా ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేశారు, 10 కోట్లకు పైగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్లను ఇచ్చి నిరుపేద మాతృమూర్తుల ఆనందానికి కారణమయ్యారు. ఇలా ఎన్నెన్నో పథకాలను ప్రవేశ పెడుతూ దేశ సర్వోన్నత స్థితికి తీసుకువెళ్లేందుకు వికసితభారత్ లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధన కోసం కేంద్రంలోని ఎన్డీఏ సర్కార్ అహర్నిశలు పాటుపడుతుందని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టి ప్రజా రంజక పాలన అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లి వారి అసమర్థ పాలనను ఎండగట్టాలన్నారు. కేంద్ర పథకాల పేర్లను బయట పెట్టకుండా కేంద్రం ఇచ్చే అనేక పథకాలు మావే అంటూ లేని గొప్పలు చెప్పుకొస్తున్న కాంగ్రెస్కు బుద్ధి చెప్పే రోజులు దగ్గరకు వచ్చాయని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు భారతీయ జనతా పార్టీని ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం కిష్టాపురం గ్రామంలో గుడి ప్రాంగణం లో మరియు పరిసర ప్రాంతాలలో గ్రీనరీ కోసం మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్ , మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మి నారాయణ, మాజీ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, సీనియర్ నాయకులు వందనపు భాస్కరరావు, సుభాని, బూత్ అధ్యక్షులు రామారావు,గ్రామస్తులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన

## - రోడ్డును ప్రారంభోత్సవం చేసిన మంత్రి పొంగులేటి







**ఖమ్మం బ్యూరో/జూన్20(జర్నలిస్ట్ వార్త):** పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రివర్యులు, తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలో 5 కోట్ల 50 లక్షలతో నిర్మించిన రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల దీవేనెలతో రాష్ట్రంలో సంవత్సరంన్నర క్రితం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, తల్లాడ- నారాయణ పురం- కొడవటిమెట్ట గ్రామాలను కలిపి 5 కోట్ల 50 లక్షలతో రోడ్డు నిర్మించామని అన్నారు. గత పాలకులు అమలు చేసిన పథకాలను కొనసాగిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను పేదలకు చిత్తశుద్ధితో అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఇఇ తానేశ్వర్, కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్, పెనుబల్లి డిఇ ఎండి. ఖలీల్ అహ్మద్, తహసీల్దార్, ఎంపీడీఓ, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

## - ప్రతి పేదోడికి ఇందిరమ్మ ఇల్లు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అమలు - మంత్రి పొంగిలేటి





**కల్లూరు/జూన్20(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పూరి గుడిసె పేదోడికి ఇందిరమ్మ ఇల్లు అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కల్లూరు పట్టణంలోని డిఎంపి ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ ఆధ్వర్యంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బ్రహ్మరథం పట్టారు.అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రానున్న పంచాయతీ ఎన్నికల్లో పునాదులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులేనని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి వెళ్లాయని గత 12 సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలకు గూడు లేక ఒకే కుటుంబంలో మగ్గుతూ మూలుగుతూ ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమై తగాధల రూపాన ఇచ్చిన నేడు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్క నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు సొంత స్థలములో కట్టుకునే విధంగా ప్రభుత్వం చేపట్టిన గొప్ప పథకమని తెలిపారు. భారత దేశ చరిత్రలోనే మరి ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతనలో అభివృద్ధి పథకాలు అనేకమై ప్రజల ముంగిట్లోకి ఉన్నాయని, ఏ ఊరు పోయినా ఏ వాడ వెళ్లిన మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలు బ్రహ్మరథం కట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి పునాదులుగా ప్రజలు నిలవడం అభివృద్ధి పథకాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క నిరుపేదకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు ఎమ్మెల్యేలు మంత్రులు సైతం ప్రజల హృదయాల్లో నిలిచి ఉన్నారని, సత్తుపల్లి నియోజకవర్గం లో మరి ఎన్నడు లేని విధంగా సత్తుపల్లి నియోజకవర్గ చెల్లెమ్మ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ చేస్తున్న అభివృద్ధి పథకాలు తెలంగాణ రాజధానికి వచ్చి సత్తుపల్లికి కావాల్సిన నిధులను ఇందిరమ్మ ఇండ్లను అభివృద్ధి కావాల్సిన ఆర్థిక వనరులను సైతం తీసుకొని వచ్చి సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అటు డాక్టర్ గా ఇటు ప్రజలకు తోడుగా ఉంటూ నిత్యము సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా అలసట చెందక ప్రజల వద్దకే వెళ్లి వాళ్ళ కష్టాలను తెలుసుకొని నియోజకవర్గంతో ఇరువురు దంపతులు మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఐదు మండలాల్లో చుట్టి ప్రజానాడిని తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను నేరుగా నిరుపేదలకు చేరేలా ముందడుగు వేయటం ఎంతో అభినందనీయమన్నారు. మనం చేస్తున్న అభివృద్ధిని చూసి మరి కొందరు ఓరువలేక మన మధ్యన సిచ్చు పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు కానీ వాటిని ఏ ఒక్కరు కూడాను స్వాగతించక వాటిని తొక్కి వేయాలని కాంగ్రెస్ అంటే ప్రజలు ప్రజలంటే మనము అనే దృఢ సంకల్పంతో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ముందడుగు వేసి రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం జయభేరిని ఎగరవేయాలని తమ సత్తాను చాటాలని కల్లూరు మండల కార్యకర్తలు జోష్ణ నింపారు.

**అనంతరం మట్టా దయానంద్ మాట్లాడుతూ**

కల్లూరు మున్సిపాలిటీగా ఘన కీర్తిని తీసుకొని వచ్చింది మన మంత్రి పొంగులేటి శ్రశ్రీనన్న మన అందరి కోరిక మేరకు ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న మున్సిపాలిటీని నేడు కల్లూరు కి తీసుకువచ్చి కల్లూరు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అందుకు నేడు కల్లూరు మండల కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు బ్రహ్మరథం కట్టి స్వాగతించటం అందుకు నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ.జి.ఐ.డి.సి చైర్మన్ మువ్వ విజయబాబు, కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ దేవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోట్రు అర్జున్ రావు, మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణ, భాగం ప్రభాకర్ చౌదరి,ఏనుగు సత్యం బాబు, కొండపల్లి శ్రీమన్నారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జీఎస్సార్





**టేకుమట్ల/జూన్20(జర్నలిస్ట్ వార్త):**గణేష్ పార్థీవ దేహానికి ఎమ్మెల్యే జీఎస్సార్ నివాళులు అర్పించారు. శుక్రవారం ఉదయం టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ నాయకుడు గాజర్ల రవి అలియాస్ గణేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి జిల్లా మారేడుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కింటుకూరు అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం జరిగిన ఎన్కౌంటరులో మరణించారు. మృతదేహం శుక్రవారం ఉదయం స్వంత గ్రామానికి రాగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వెలిశాల గ్రామానికి వచ్చి పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# గాజర్ల రవి పార్థీవ దేహానికి నివాళులర్పించిన మాజీ జడ్పీటిసి మోటపోతుల శివ శంకర్ గౌడ్



**భూపాలపల్లి/టేకుమట్ల/జోన్20(జర్నలిస్ట్ వార్త):** మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి పార్థీవ దేహానికి మాజీ జడ్పిటిసి మోటపోతుల శివ శంకర్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు.శుక్రవారం ఉదయం టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ గణేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి జిల్లా మారేడుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కింటుకూరు అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం జరిగిన ఎన్కౌంటరులో మరణించారు. మృతదేహం ఈరోజు ఉదయం స్వంత గ్రామం వేలిశాలకు రాగా విషయం తెలుసుకున్న మాజీ జడ్పిటిసి మోటు మోటపోతుల శివ శంకర్ గౌడ్ వేలిశాల గ్రామానికి వచ్చి పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అనంతరం మృతి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ నేత గాజర్ల రవి ఏగణేష్ సోదరుడు అయినటువంటి మాజీ మావోయిస్టు నేత, ప్రస్తుత పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ ఏఐతు, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని వారిని ఓదార్చారు. వారి వెంట గణపురం మండల కేంద్రానికి చెందిన నాయకులు ఉన్నారు.

# విమర్శలతో కూడినదే రాజకీయం

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు సద్దాం హుస్సేన్



**వేలేరు/జూన్20(జర్నలిస్ట్ వార్త):** స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గానికి ఎంఎల్ఎ కడియం శ్రీహరి 800 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి పలు అభివృద్ధి పనులను చేస్తున్న క్రమంలోనే ఆయనను చూసి ఓర్వలేక ఆయనను టార్గెట్ చేసి కొందరు వ్యక్తులు విమర్శలు చేయడం సరైంది కాదని వేలేరు గ్రామమాజీఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ వేలేరు మండల నాయకుడు ఎండి సద్దాంహుస్సేన్ అన్నారు. శుక్రవారం వేలేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.కడియం శ్రీహరిని స్వయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలిచి వారిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి తన కూతురు కడియం కావ్యకు వరంగల్ ఎంపి టికెట్ ఇవ్వగా దాదాపు 2 లక్షల 50 వేల మెజారిటీతో విజయం సాధించిన ఎంపి కావ్య వరంగల్ ను అభివృద్ధి చేయడం,దేవాదుల సృష్టికర్త స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ ఎంఎల్ఎ కడియం శ్రీహరి ప్రతిరోజు అధికారులతో, నాయకులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలపై దృష్టి సారిస్తూ నియోజకవర్గ అభివృద్ధి ఎంత వరకు జరిగింది అనే అంశాలపైన దృష్టి పెట్టి అభివృద్ధి చేస్తుంటే కొందరు వ్యక్తులు ఆయనను టార్గెట్ చేసి మాట్లాడడం మంచి పద్ధతి కాదు అని సద్దాంహుస్సేన్ హితవు పలికారు. కొంతమంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఇదే అదునుగా భావించి సామాజిక మాధ్యమాలలో వైరల్ చేయడం సరైంది కాదని మీబిఆర్ఎస్ పార్టీలో జరిగే సన్నివేశాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేలేరు గ్రామశాఖ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి, పిన్నింటి తిరుపతి రెడ్డి, అక్కల శంకర్, మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు జెట్టి అరవింద్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, కూరపాటి శ్రీకాంత్, సోషల్ మీడియా ఇంచార్జ్ ఎండి సలీం మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# గోగుల లావణ్య ను పరామర్శించిన పేరెంట్స్ కమిటీ మెంబెర్స్





వరంగల్/జూన్20(జర్నలిస్ట్ వార్త):వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం లోని పర్వతగిరి మండలం రోళ్లకర్ గ్రామానికి చెందిన గోగుల లావణ్య, పర్వతగిరి గురుకుల పాఠశాలపేరెంట్స్ కమిటీ సభ్యురాలు లావణ్య కి ఇటీవలే స్కూటీ నడిపే క్రమంలో స్కిడ్ అయి ఎడమ చెయ్యికి క్రాక్ రావడం జరిగింది ఇట్టి విషయాన్ని తెలుసుకున్న పేరెంట్స్ కమిటీ సభ్యులు శుక్రవారం లావణ్య స్వగృహానికి చేరుకోని ఆమెను పారమర్శించి వారికి మనో దర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమం లో పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, కమిటీ సభ్యులు, ఐలపాక స్వప్న, మాదాసి కృష్ణ, యాకూబ్ తదితరులు ఉన్నారు.

# పేలుడు పదార్థాలు స్వాధీనం





**పర్వతగిరి/జూన్20(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కొంకపాక గ్రామ శివారులో గోపనపల్లి గ్రామానికి చెందిన రైతు అశోక్ తన వ్యవసాయ పొలంలో బండరాళ్ళను పగలగొట్టడానికి ఎలాంటి అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలను ఉపయోగిస్తున్నారని సమాచారంతో పోలీసులు శుక్రవారం తనిఖీ చేశారు. తనిఖీలో 90 జిలేటీన్ స్టిక్స్, 39 డిటోనేటర్లు లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. పేలుడు పదార్థాలతో పాటు కంప్రెషర్ ట్రాక్టర్ స్వాధీనం చేసుకొని ట్రాక్టర్ యజమాని పవన్ కళ్యాణ్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ పేర్కొన్నారు. అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలను ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.